## కథ

# ప్రణాళిక

## కోలపల్లి ఈశ్వర్

చాలా రోజుల నుండీ ముకుందం ఖాళీగా ఉంటున్నాడు. అంతకు ముందు ఏవేవో చిన్నా చితకా ఉద్యోగాలు చేస్తూ రోజులు వెళ్లబుచ్చుతూ వచ్చినా ఎందుకో ఉన్నట్టుండి అతని వైఖరి మారిపోయింది.

'ఏమిటీ బానిస బ్రతుకు? వాడికీ వీడికీ అడుగులకి మడుగులొత్తుతూ, ఇష్టం లేకపోయినా సలాం కొడుతూ పొద్దస్తమానం ఒళ్లు హూనం చేసుకుని సాధించేదేమిటి? నెలకి పదిహేను వందలకంటే ఎక్కువ రాదు. వచ్చే జీతం పదిహేను రోజులు కూడా రాదు. చివరికి ఈ చాకిరీ చేస్తేనేం, చేయకపోతేనేం అసలు...' అనే ఆలోచన అతనిలో కలిగింది.

సరే, మనిషి ఖాళీగా ఉన్నా, ఖాళీ కడుపుతో నెట్టుకురాలేం కదా. డబ్బు అనేదొకటి కావాలి. అయితే డబ్బు సంపాదించేందుకు నీతీ, నిజాయితీ, శ్రమ తప్ప ఇంకో మార్గం లేదా అని ముకుందం ఆలోచించాడు. ఆలోచిస్తూ రోడ్లమ్మట తిరుగుతూ ఉంటే ఒక ఐడియా వచ్చింది. ఒక ఐడియా జీవితాన్నే మార్చేస్తుందో లేదోగానీ, కనీసం పూట గడవడానికైనా పనికి రాకుండా పోతుందా అనుకున్నాడు.


ఈ ప్రణాళిక ఆచరణలో పెట్టాలంటే మొండి ధైర్యం కావాలని ముకుందానికి తెలుసు. ఇకపోతే మంచా చెడా అనేది అతనికి అనవసరం. మంచిని నమ్ముకుంటేనే చెడ్డరోజులొచ్చాయి తనకి అని అతని ప్రగాఢ నమ్మకం.

మార్గం ఏదైనా గమ్యం చేరడమే ముఖ్యం కదా. రంగంలో దిగందే ఆటుపోటుల సంగతెలా చెప్పేది! ధైర్యే సాహసే లక్ష్మికదా! లక్ష్మి కోసం సాహసం ముడిసరుకుగా, ధైర్యం పెట్టుబడిగా ఈ బిజినెస్ చేయక తప్పదు అనుకున్న ముకుందం ముందడుగు వేసాడు.

ఎదురుగా వేపచెట్టు కింద వుంది ఓ చిన్న మిఠాయి కొట్టు. నాలుగైదు రకాల స్వీట్లు, బూందీ, పకోడీ వగైరా పదార్థాలు పాత అద్దాల షెల్ఫుల్లో నుండి కనిపిస్తున్నాయి నోరూరిస్తూ. పొడుగాటి బల్ల వెనుక నలభై ఏళ్లు దాటిన కళ్లజోడాయన కుర్చీలో కూర్చుని ఎటో చూస్తున్నాడు. అతని ముందు ఓ పాత త్రాసు, ఓ పెరుగు గిన్నె, చిన్న గల్లాపెట్టె ఉన్నాయి.

కొట్లో మరెవరూ లేకపోవడంవల్ల ఈ కళ్లజోడాయనే ఆ కొట్టు యజమాని అని గ్రహించాడు ముకుందం. కొట్టు వెనకాల ఓ పాత పెంకుటింట్లో నుండి ఎవరివో మాటలు... అంటే ఆయన కుటుంబం ఆ ఇంట్లో స్వీట్లు అవీ తయారుచేస్తూ బిజీగా ఉండి ఉంటారు. కాబట్టి లక్ష్యం మరింత సులభంగా నెరవేరుతుందన్నమాట. లోలోన ఆనందిస్తూ చకచకా అటువైపు అడుగులేసాడు.

దర్జాగా, హుందాగా కళ్లజోడాయన దగ్గరకెళ్లి షెల్ఫులోకి చూస్తున్న ముకుందాన్ని ''చెప్పండి సార్...ఏం కావాలి?'' అని ప్రశ్నించాడు ఆయన




ఇంతలో ఓ ముప్పయ్యేళ్ల మనిషి రయ్యిన సైకిల్‌పై వచ్చి కొట్టుముందు ఆగాడు. ట్రింగ్... ట్రింగ్ మంటూ బెల్లు మోగించాడు. అతని జేబు ఏవో చిన్న పుస్తకాలతోనూ, నోట్లతోనూ బరువుగా ఉంది. ఇతను డబ్బులు అప్పిచ్చి రోజూ వచ్చి కొంత కలెక్ట్ చేసుకునే ఫైనాన్షియర్ అని గ్రహించాడు ముకుందం.

కళ్లజోడు పైనుండి చూస్తూ. తనకి తగినంత గౌరవ మర్యాదలు లభించడంతో ముకుందంకు మరింత ధైర్యం కలిగింది. అయితే అందుకు ఎంతో కష్టపడ్డాడు కూడా మరి. ఉన్నది ఒకే జత అయినా గత రాత్రి సబ్బుతో తెల్లగా ఉతికి ఉద యాన్నే వెళ్లి ఇస్త్రీ చేయించుకుని వచ్చాడు. పక్క వీధిలో అరటిపళ్ల కొట్టు రంగడి దగ్గరకు వెళ్లి బతి మిలాడి పది రూపాయల అప్పు తెచ్చుకున్నాడు.

గొంతు సవరించుకుని ''ఈ స్వీట్లన్నీ నేతితో తయారు చేసినవేనా?'' అన్నాడు.

కళ్లజోడాయన ఇబ్బందిగా నవ్వుతూ ''అసలు సిసలు నేయి కాకపోయినా డాల్డా మాత్రం వాడలే దండీ. ఉన్న విషయం చెప్పడం మంచిదికదా. మాకు గిట్టుబాటయ్యే ప్రయత్నం మేము చేసుకో వడంలో తప్పులేదుకదా అని నా అభిప్రాయం.'' అన్నాడు. ముకుందం తల వూపుతూ సంభాషణ పొడిగించాడు. లడ్డూ, బాదుషా, జిలేబీ వగైరా పదార్థాల నాణ్యత, తాజాదనం గురించి మరిన్ని ప్రశ్నలు వేసాడు. అలా వాళ్లు కొంటున్నప్పుడే ముకుందం తన జేబులో నుండి పది రూపాయల నోటు తీసి షాపాయనకిచ్చి జిలేబీ వంద గ్రాములు కట్టివ్వమన్నాడు.

మిగిలినవాళ్లు వెళ్లిపోయాక జిలేబీ పొట్లంతో చేతిని ముందుకు చాచి కళ్లజోడాయన వైపు చూసాడు. అర్థంకాక ''జిలేబీ ఇచ్చానా సార్'' అని అడిగాడు.

''జిలేబీ ఇచ్చారు. చిల్లరే ఇవ్వలేదు''

''అరెరె... మర్చిపోయినట్టున్నాను. ఎంతి చ్చారు?'' నొచ్చుకుంటూ అడిగాడు ప్రొప్రయి టర్.

''వంద నోటు ఇచ్చాను'' చెప్పేది అబద్ధమ యినా, వేగంగా గుండె కొట్టుకుంటున్నా తడబడ కుండా చెప్పాడు ముకుందం.

''అలాగా'' అంటూ గల్లాపెట్టె తెరిచి తొంభై రూపాయలు లెక్కపెట్టి ముకుందం చేతిలో పెట్టాడు.

ముకుందం ఆనందంగా బయటకు వచ్చాడు. ఇంతకుముందు వచ్చిన కష్టమర్లలో ఒకడు వంద నోటు ఇవ్వడం చూసాడు కనుకే తాను వంద నోటు ఇచ్చినట్లు చెప్పాడు. ప్లాను సక్సెస్ కావ డంతో హుషారుగా ఈల వేసుకుంటూ బయలుదే రాడు.

చేస్తున్నది మోసమా, అన్యాయమా అన్నది పక్కనబెడితే కష్టపడకుండా డబ్బు సంపాదించడం ఎంతో బాగుంది అతనికి. అయితే ఈ సీక్రెట్ బయటపడకుండా జాగ్రత్త పడుతూనే ఉన్నాడు. వెళ్లిన షాపుకే మళ్లీ వెళ్లకుండా జనం గుంపులు గుంపులుగా ఉన్నప్పుడు కొంచెం అమాయకంగా కనిపిస్తున్నవారి దగ్గరే తన ట్రిక్కు ప్రయోగిస్తు న్నాడు. అలా వీలునుబట్టి పది నోటిచ్చాననో, ఇరవై అనో, యాభై అనో, వంద అనో చెప్పి హాయిగా, విలాసంగా బ్రతికేస్తున్నాడు ముకుందం.

ఒకటి రెండుసార్లు ఎదురు దెబ్బలు కూడా తగ లకపోలేదు. ''పదిచ్చి యాభై అంటావా?'' ''అనీ, ''అసలు నువ్వు డబ్బే ఇవ్వలేదు పో'' అనీ మొండి కేసి వెళ్లగొట్టినవాళ్లూ ఉన్నారు. బిజినెస్ అన్నాక లాభనష్టాలు సమానమే కదా అని సర్దుకుపోతు న్నాడు. ఆ విధంగా టోకరాలతో ఎంజాయ్ చేస్తూ వస్తూ ఓ రోజు అదే మిఠాయి కొట్టువైపు వచ్చాడు. ఆ కొట్టాయన పేరు భగవాన్‌దాసు అనీ, అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారనీ ఈమధ్యే తెలుసుకున్నాడు. ఈరోజు మరోసారి దాసుకు టోకరా ఇచ్చేందుకు కొట్టులోకి వెళ్లాడు. దాసు ముకుందాన్ని చూసి పలకరింపుగా నవ్వాడు.

ముకుందం వెనకటిలాగే అదీ ఇదీ మాట్లా డుతూ కొద్దిమంది కష్టమర్లు వచ్చి వెళ్లిపోగానే తిరిగి తన ప్లాను అమలు చేసాడు.

భగవాన్‌దాసు ఏమాత్రం అనుమానపడ కుండా గల్లా పెట్టెలో నుండి తొంభై రూపాయలు తీసి ఇచ్చేసాడు. ముకుందానికి ఆశ్చర్యం కలిగింది. వీడు ఇంత వెర్రిబాగులవాడా? అనుకున్నాడు.

నాలుగు రోజుల తరువాత...

జేబులో రూపాయి కూడా లేకపోయేసరికి ముకుందంకు పిచ్చెక్కినట్టుగా ఉండి బజారుకు వచ్చాడు. నాలుగు వీధులు తిరిగాడు. ఆ రోజు ఆదివారం కావడంతో చాలావరకు షాపులు మూసే ఉన్నాయి. అతనికి చిరాకుతోపాటు నీరసంగా వుంది. అప్పుడు గుర్తుకొచ్చాడు భగవాన్‌దాసు. అతను కొట్టు ఏ రోజూ మూయడు. అంతలోనే మళ్లీ నిరాశ. చేతిలో డబ్బులసలే లేవు. ఇప్పు డెలా? ఆలోచించాడు.

'సరేలే చూద్దాం' అనుకుని కొట్టువైపు వెళ్లాడు. నలుగురు కష్టమర్లు ఉన్నారు. వెళ్లి వారి వెనకాల నిలబడి, వాళ్లు వెళ్లిపోయేదాకా ఉండి చేయి చాచి దాసువైపు చూసాడు. దాసు ఒక్కసారి ముకుందంవైపు చూసి తక్షణమే వంద గ్రాముల జిలేబీ ప్యాక్ చేసాడు. గల్లాపెట్టె తెరిచి వెనువెంటనే తొంభై రూపాయలు లెక్కపెట్టాడు.

ముకుందం తెల్లబోయాడు. ఈ రోజు దాసు ఏమీ ప్రశ్నలు వేయకుండానే జిలేబీతోపాటు డబ్బూ ఇస్తున్నాడు. అంటే తనపై పూర్తిగా నమ్మ కమా? తాను చేస్తున్న మోసం గురించి అతనికి అనుమానమే రాలేదా? ఇంతలో ఓ ముప్పయ్యేళ్ల మనిషి రయ్యిన సైకిల్‌పై వచ్చి కొట్టుముందు ఆగాడు. ట్రింగ్...ట్రింగ్ మంటూ బెల్లు మోగిం చాడు. అతని జేబు ఏవో చిన్న పుస్తకాలతోనూ, నోట్లతోనూ బరువుగా ఉంది. ఇతను డబ్బులు అప్పిచ్చి రోజూ వచ్చి కొంత కలెక్ట్ చేసుకునే ఫైనాన్షి యర్ అని గ్రహించాడు ముకుందం.

భగవాన్‌దాసు ఇటు చూస్తూ ''రసూల్ భాయ్...కాస్సేపాగిరా. ఇదిగో పెట్టెలో ఒక్క వంద నోటు కూడా లేదు. గంట క్రిందటే ఉన్న డబ్బంతా కిరాణా కొట్లో సరుకులు కొనడం కోసం మావాళ్లు పట్టుకెళ్లారు. ఈ రోజంతా అయిదు రూపాయల కంటే ఎక్కువ బేరం చేయ నివాళ్లే వస్తున్నారు'' అన్నాడు.

రసూల్ వెళ్లిపోయాడు సరేనంటూ. దాసు మాటలు ముకుందానికి అర్థం కాలేదు.

'ఇదేమిటి? గల్లాపెట్టెలో ఒక్క వంద నోటు లేదంటూనే తనకి తొంభై రూపాయలు లెక్కపెట్టి ఇచ్చాడు. ఏమిటి ఇతని ఉద్దేశ్యం? అయోమ యంగా చూస్తున్నాడు ముకుందం.

''తీసుకోండి సార్... మీక్కావాల్సిన స్వీటు, మీక్కావాల్సిన డబ్బు... తీసుకోండి''

ముకుందానికి ఏదో తెలియని భయంతో ఒళ్లంతా చెమటల్లు పట్టాయి. చేతులు నలుము కుంటూ ఎదురుగా ఉంచిన డబ్బు, స్వీటువైపు, దాసువైపు మార్చి మార్చి చూస్తున్నాడు.

''ఏమైంది సార్... సందేహిస్తున్నారెందుకు? తీసుకోండి ఫర్వాలేదు''

క్షణాలు గడుస్తున్నా ముకుందం తలెత్తలేదు. చివరికి దాసే అన్నాడు.

''ఫీలవుతున్నారా సార్! అవసరంలేదు. మీరు నాకు వంద నోటు ఇచ్చారు. నేను ఈ గల్లాపెట్టె లోనే వేసుకున్నాను. పొరపాటున ఇంకెవరికో ఇచ్చి ఉంటానులెండి. అదీకాక నాకు కళ్లు సరిగా పనిచే యవు. చూసారుగా ఈ కళ్లజోడు. పెద్ద పాయింటు. అద్దాలు పెట్టుకున్నా ఏదో కొద్దిగా కని పిస్తుందంతే! ఎదుటి వ్యక్తిని నమ్మడమే తప్ప మరోటి ఆలోచించను. ఈ ప్రపంచంలో నాలుగు రోజులు ఉండిపోవడానికి వచ్చాము. వెళుతూ తీసుకెళ్లేది ఏదీలేదు. ఇవ్వమన్నారు... ఉన్నాయి కనుక ఇస్తున్నాను. మీరు నిజంగా డబ్బులిచ్చారో లేదో, ఎంతిచ్చారో మీకు తెలుసు. చేస్తున్నది మంచా చెడా మీ అంతరాత్మకి తెలుసు. తీసు కోండి''

ముకుందానికి కొరడా దెబ్బల్లా తాకాయి ఆ మాటలు.

★ ★ ★

వారంరోజుల్లోనే ఒక పాత చక్రాల బండి అద్దెకు తీసుకుని తన ఫ్రెండు సహాయంతో అరటి పళ్ల వ్యాపారం మొదలుపెట్టాడు.

నెలరోజుల తరువాత భగవాన్‌దాసును కలిసి అతనికి ఇవ్వాల్సిన డబ్బు ఇచ్చేసాడు. ఇంకెప్పుడూ ముకుందం తన అంతరాత్మకి విరుద్ధంగా నడవ లేదు.

☆